# ముద్దబంతి నవ్వింది

ఎమ్మెస్. బాబూరావ్

టవర్‌క్లాక్ ఓపిగ్గా పన్నెండు కొట్టి, ఓపిక చచ్చి తన నోరుతానే నొక్కుకున్న ఓ వీకెండ్ జాలీ డే మధ్యాహ్నం కాలేజీ హాస్టల్ స్ట్రిక్టీ ఫర్‌మెన్‌లో ఒక అందమైన గావు కేక వినబడింది.

అటు తరువాత ఆ అందమైన గావుకేక తాలూకు వ్యక్తి తాలూకా సైకిలు ముందు చక్రం, ఆ పిమ్మట ఆ సైకిలూ, సైకిలు యజమాని నారాయణ కనబడతారు, ఓపర్నికస్ చెప్పినట్టు. కాబట్టి భూమి గుండ్రంగా వుందని ఒప్పేసుకోవచ్చు.



అతగాడికి అంటే సదరు నారాయణకు తరచుగా అలా అందమైన గావుకేకలు పెట్టడం, పార్టీలు కొట్టెయ్యడం విధిగా అలవాటు.

ఫస్ట్ టెరమ్ అయ్యాక ఆర్ట్సుఫస్టియర్‌లో ఓ అమ్మడు చేరబోతుందనీ, ఆ అమ్మాయి పేరు ఫలానా అనీ ఆవిడ్ని ముందు తనే చూశాననీ ఒక చక్కటి గావుకేక పెట్టి పేరు చెప్పినందుగ్గాను పబ్లిగ్గా కాలేజీ కేంటీన్‌లో వెజిటిబుల్ సలావు పార్టీ కొట్టేశాడు.

అతి సీరియస్‌గా 'సన్యాసయ్య అండ్ రంగనాధాచారి' గైడులోంచి ఎకనామిక్స్ ఎస్సైన్‌మెంట్సు కాపీ చేసేస్తున్న అవతారం చెవిలో "వెల్‌మై డియర్ ఫెలో, ఎకనమిక్సు ప్రొఫెసరు యాత్రల కెళ్ళారోచ్" అనే గావుకేక పెట్టి అతగాడికి రిలీఫ్ ఇచ్చినందుగ్గాను సోఫియాలారెన్స్ పిక్చర్‌కు ఛాన్స్ సంపాయించేసాడు.

ఈ మార్చికి జనరల్ ఎడ్యుకేషనూ, కెమిస్ట్రీ మిగిలిపోయేలా వున్నాయని. 'టూలీ అండ్ సోపీ'ని "టువర్ట్స్ అండర్ స్టాండింగ్ ఇండియా"ను ఒళ్లో పెట్టుకొని కొండంత బెంగ పడిపోతున్న కొండబాబు రూమ్‌లో "విద్యామంత్రి మారా" డనీ ఆయనతోబాటు మునుపటి రివైజ్‌డు రెగ్యులేషన్సు మంచివైనా మారక తప్పదనీ. వాటి స్థానే మోడిఫైడు రెగ్యులేషన్సు అనేవి వచ్చి తీరుతున్నాయనీ. మాకు "ఆరారే" కావాలనీ బ్రహ్మాండం బ్రద్ద లయ్యేలా స్ట్రయిక్ చేసినా, పొట్టి శ్రీరాములుగారి శిష్యులు కుర్రాళ్ళకు తోడైనా, యూనివర్శిటీ వాళ్లు మాత్రం ఏమాత్రం చలించకుండా "పార్కులాం" అంటూ అందర్నీ బుట్టలో వేసేసి మోడిఫైడ్ రెగ్యులేషన్స్ ఖరారు చేస్తారనీ. తద్వారా కొండబాబు లాంటివారి అదృష్టం పండి జనరల్ ఎడ్యుకేషన్ అనే పరీక్షే వుండబోదనీ, షష్టియర్ ఎగ్జామ్స్ అసలే వుండవనీ, వార్తేరు నుండి సంపాయించిన శుభవార్త కొండబాబు చెవిలో పారేసి, సీక్రెట్‌గా పంజాబీ హోటల్లో కోడి బిరియానీ లాగించేసేడు.

రైల్వేగార్డు దగ్గర సప్లిమెంటు అందరికన్నా ముందు సంపాయించేసి "రిజల్సొచ్చినయ్ రోయ్" అని మామూలుగా అరిచేసి హోల్ పాసైన వాళ్ళ దగ్గర నిండు పార్టీ పుచ్చేసుకొని, అనక అన్నీ మిగిలిన వారినీ, ఒక్కొక్కటే మిగిలిన వారినీ సందర్శించి "మాలతి ప్రేమించక పోతే స్నేహలత ప్రేమించదా? మార్చి పోతే సెప్టెంబరు లేదా? సెప్టెంబరు పోతే మార్చి రాదా? ఆలస్యం అయితే అచ్చన్న హోటల్లో చల్లారిపోయిన బజ్జీలు కూడా మిగలవు. నడవండి గురూ కాఫీకి పోదాం" అని ఓదార్చబోయి అలవాటులో పొరపాటుగా గావుకేక పెట్టి చీవాట్లు భోంచేసి. అమ్మాయిల్ని కంగ్రాట్ చెయ్యాలని వొంకపెట్టి సైకిలుమీద తుర్రుమన్నాడింకోసారి

ఇలా ఒక్కొక్క రకమైన అందమైన గావుకేకలతో ఒక్కొక్క రకమైన హాట్ కేక్స్‌లాంటి న్యూస్‌తో తరచుగా పార్టీలారగించటం, అరుదుగా చీవాట్లులాంటివి భోంచెయ్యటం నారాయణకు అలవాటు

ఆ ఆదివారం మధ్యాహ్నం జనతా ఎక్స్‌ప్రెస్‌లా వూడిపడి "వురేయ్ కొంపలంటుకున్నాయ్ రోయ్" అని మామూలు ధోరణిలో గావుకేక పెట్టి సగం కూజా ఖాళీ చేసి కుర్చీలో కూలబడి తాటాకు ఫేన్‌తో విసిరికోవటం మొదలెట్టాడు. తెలుగు క్లాసులో అటెన్‌డెన్సు అరిచేసి అనక కబుర్లాడుకోడానికీ, సిగరెట్లూ దెయ్యడానికీ కాలేజీ కేంపస్‌లోని చెట్లక్రిందకు చేరుకున్నట్టు, హాస్టలు పక్షులన్నీ నారాయణ చుట్టూ చేరేయి.

పరోపకారి దాసు, నారాయణ చేతిలోని 'ఫేన్' లాక్కొని అతగాడి కొకసారి విసిరి, తాను విసురుకోవటం మొదలు పెట్టేడు సిగరెట్ పెట్టె బ్లాక్ వారిచ్చిన శ్వేతకాష్ఠం అగ్గిపెట్టె బ్లాకు వారిచ్చిన అగ్గిపుల్లా తీసేసుకొని ఒక్కసారి కళ్ళు నులుముకొని, అందరూ వచ్చారా? లేదా? అన్నట్టు మౌనంగా పరీక్షలో మునిగిపోయాడు. (సిగరెట్టుపెట్టె బ్లాక్ అంటే

# సృష్టిచిత్రం!



రెండుకాళ్ళు, రెండు తలలూ, నాలుగు చేతులతో బాంగ్ కాక్ లోని హ్వ్యాయాచ్యా హాస్పిటల్ లో జన్మించ

జూనియర్స్ వుండే డబుల్ రూమ్స్ బ్లాక్ అనీ అగ్గిపెట్టె బ్లాక్ అంటే సీనియర్స్ వుండే సింగిల్ రూమ్స్ బ్లాక్ అనీ తెలీని స్టూడెంట్ కుర్రాళ్లు వుంటారనుకోను. అగ్గిపెట్టె బ్లాక్ లో వుండేవాళ్లంతా నిజంగా అగ్గిపుల్ల లాంటి వారనే ఇంకో అర్థం కూడా వుంది.)

మౌనంగా వుండిపోయిన అతగాణ్ణి "ఎక్కడరా? పటమటిలోనా? భద్రాచలం లోనా? పియూసీ షెడ్డుల్లోనా? లేక కెమిస్ట్రీలేబ్ లోనా?" అని తలో ప్రశ్న వేసిన మిత్రబృందాన్ని చూసి, అజ్ఞాన చీకటిలో, సంసారసాగరంలో కొట్టుకు పోతున్న మృగాల్లాంటి మానవుల్ని చూసి దొంగస్వామీజీ హాసం చేస్తా.

"ఆనక కాఫీ లచ్మి పిన్మా'యో 'హిచ్- స్తాంగాని సస్పెన్సు బద్దలుచెయ్యనా?" అని ఎవరన్నా అంటారేమోనని రెండు క్షణాలు చూసి. సిగరెట్టువాసన తప్ప ఆ వాసన లేపీ లేవని పసిగట్టి, నెలాకరు రోజులని గుర్తుతెచ్చుకొని, వీళ్ళెక్కడికి పోతార్లే అని సరిపెట్టుకొని "వెంకటేశం మళ్ళీ ప్రేమలో పడ్డాడోచ్" అని రెండో గావుకేక పెట్టి వూరుకొన్నాడు.

అందరూ ముక్కుమీద వేలేసుకొని, సిగరెట్లు నోట్లోంచి తియ్యకపోతే నోరు

చటానికిగాను ముక్కుమీద వేలుతీసేసారు. కళ్లు తేలేసి ఎంతవరకూ నిజం? అనే సందిగ్ధంలో పడి నెమ్మదిగా తేరుకోవడం మొదలెట్టారు. కుర్రాళ్ళు అందులోనూ టీనేజ్ కాలేజీ కుర్రాళ్లు ప్రేమవలలో చిక్కుకోవటం విని అమితంగా ఆశ్చర్య పడి పోవటంతో, ముక్కుమీద వేలేసు కోవటంలో అర్థంలేదు. అయితే వెంక టేశం గతచరిత్ర తెలిసిన వాళ్లంతా ముక్కు మీద వేలేసుకోక తప్పదు.

ఒక్కొక్కరికీ ఒక్కొక్క రకమైన ఆదర్శాలూ, జీవితంపట్ల సిద్ధాంతాలూ గట్టా వుంటాయి. అలాగే వెంకటేశానికీ కొన్ని కట్టుబాట్లూ, కొన్ని సిద్ధాంతాలూ అవీ వున్నాయి. వాటి పరిధిని కలలో కూడా దాటకూడదని ఒట్టుపెట్టుకొన్న వెంకటేశం మారిపోయాడంటే ఆశ్చ ర్యం కదూ?

'విద్యార్థిదశలో ప్రేమలో పడకూడదు' అనేది వెంకటేశం గోల్డెన్ మోటో.


## ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

### ప్రవేశ రుసుము లేదు! మీరు తప్పక బహుమతిని పొందగలరు!

సహాయము కొరకు నమూనా

నం. 58

మొదటి బహుమతి కాశ్మీరుకు ఏడురోజుల యాత్ర ిక రు. 990/-ల నగదు, రెండవ బహుమతి టేపు రికార్డరు రు 500/-ల నగదు; మూడవ బహుమతి (300) 290/- విలువ గల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల వరల్డ్ ట్రాన్సిష్టర్ సగం ధరకే. మీ కుటుంబానికి జీవిత ాలపు బహుమతి. 4 వ బహుమతి మా ఆఫీసుకు చేరిన మొదటి ఎంట్రీకి రు. 100/-ల నగదు. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది.

, నుండి 23 (ఇరవైమూడు) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా 62 (అరవై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించవలెను ఉపయోగించు సూచన ప్రతి గడిలోని అంకెకూ ఒకటి కలిపిన మొత్తము 62 అగును కాని అఫిషియల్ సొల్యూషన్ పొందుటకు ఆ అంకెలను తిరిగి కూర్చుకొనవలెను బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను. ఫలితముల కొరకు ప్రతి ఎంట్రీకి 45 పైసల స్టాంపులు పంపవలెను.

ముగింపు తేది 30-1-'75

**KALTAX PHILIFS INDIA (MJM - 62)**
**P. O. Box No. 1023, Delhi-6.**

ఆయితే అతగాడు రాసేవన్నీ ఇంచుమించు ప్రేమకథలు. "ఇది మహాదారుణం" అని చాలా సివియర్‌గా క్రిటిసైజ్ చేసారు మిత్రులు. అయినా అతగాడు తన సిద్ధాంతాలని ఇంకొకరి ఇష్టంకోసం మార్చుకోదలచలేదు. ఎందుకు ప్రేమలో పడకూడదో సాధకబాధకాలన్నీ ఉదాహరణలతో సహా లెక్చర్లు కొట్టి కొందరికి 'కాలక్షేపాన్ని', కొందరి 'బోరును' మరికొందరికి 'జెన్యూయిన్ థాట్'ను తెలిపిస్తాడు. అదే విషయాలమీద కథలు రాస్తున్న ప్రయత్నం అక్కడక్కడా కనిపిస్తుంది కూడా.

అతడు అనేక కారణాలు చెప్పుకొస్తాడు (ఆ కారణాలు చెప్పకుండా దాచెయ్యడం వెంకటేశానికి ద్రోహం చెయ్యడం అవుతుంది కనుక ) "ప్రేమలో పడటం వల్ల ముఖ్యంగా చదువు పాడవుతుంది." అంటాడు వెంకటేశం. ప్రేమల్లో పడుతుంటే చదువు సంగతి ఎలా వున్నా, పేకాడుకోటానికీ, సినిమాలు చూడ్డానికీ, జల్సాగా కార్నర్స్ అన్నీ తిరగానికి టైమ్ వుండకపోవచ్చు. ప్రేయసి వెనకాలో, లేదా ప్రేయసి చుట్టూ ఊహాలోకంలో తిరగటంతోనే ప్రశస్తమైన పుణ్యకాలం కాస్తా గట్టెక్కి పారిపోవచ్చు. పదిమందినోట్లోనూ ప్రేమపక్షులుగా చెలామణి అయి కాలేజీ గోడలమీద కెక్కడం మరీ బాగుండదు. ప్రేమలో ఎంతోమంది విలన్స్‌ను ఎదుర్కోవాలి. తీరా అంత సాహసానికి ఒడిగట్టితే ఆ హీరోయిన్ హీరోగార్ని నిరాకరించి ఇంకో క్రొత్త హీరోతో డ్యూయెట్టూ, జనగనమణా పాడెయ్యొచ్చు. లేదా, డబ్బు, అందం, హోదా, కులం, మతం ఇలాటి ప్రతిబంధకాలు దాటరానివై నంతగా ఎదిగిపోవచ్చు. హాబీ ప్రేమ అని ఆవిడ అనొచ్చు. లేదా సిస్టర్స్ ప్రేమో, సిన్సియర్ స్నేహమో అని కొయ్యవచ్చు. ఇంకా లోతుకెళితే పెద్దాళ్ళను నరుక్కురావటంలోని రసాభాసలు క్రొత్తవి కావు. ఒకవేళ ఇలాంటివన్నీ ఎదుర్కొన్నా భగ్న ప్రేమికులు కాకుండా ఉండలేని క్రొత్త అనివార్య పరిస్థితులు ఏర్పడవచ్చు. అప్పుడు దేవదాసులా గెడ్డం పెంచేసుకొని పైగ లేవో [illegible] ముఖేష్‌లో ప్రేమ విరహగీతాలు పాడుకుంటూ, సిగరెట్టు టిన్నులూ, రం [illegible] తాగేస్తూ [illegible] రంగా [illegible]

"అదీకాకుండా, ప్రేమలో పడితే 'లవ్' [illegible] మరో అ[illegible] చూడ్డానికీ ఫ్రీగా అవకాశం లేకుండాపోవచ్చు. అటువంటి సమయాల్లో అనేక అందమైన రంగురంగుల కొమ్మలను, పూలజడలను, చంచలాక్షులనూ చూసి ఆనందించటానికి అవకాశం వుండదు. ఇది అపచారం కాదు." "సౌందర్యాన్ని చూసి ఆనందించని, ఆరాధించని బ్రతుకెందుకో.... సీ అండ్ ఎన్‌జోయ్.... బట్ డోంట్ గో డీప్.... ఎ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫరెవర్...." అంటూ గేయకవిత్వం రాసుకొన్నాడు.

"అమ్మాయిల అందచందాల గురించి ఫ్రీగా డిస్కస్ చేసుకోవటంలో తప్పులేదని ఎందుకన్నానో తెలుసా?" అన్నాడొకసారి వెంకటేశం.

సమాధానానికి ఎదురు చూడకుండా, "మీ నాయనమ్మ బుర్రలకు ఈపాటి సమాధానం తెలిస్తే మీరో టెంపరరీ బ్రహ్మచారి మఠంలాంటిది స్థాపించి నాపర్సులాంటి పదవిని (?) కాజేద్దురు. అఫ్‌కోర్సు! నాయకణ్ణని మీ మీద పెత్తనం చెయ్యాలనే అభిమతం నాకేనాడూ లేదు ఇంతకూ నే చెప్పదలచిన దేమిటంటే, సపోజ్ ఒక బుద్ధిమంతుడు అంటే నా దృష్టిలో ఒక పిరికి సన్నాసి, ఉన్నాడనుకోండి, వాడు అమ్మాయిల్ని చూసి ఆమడదూరం పారిపోతాడు. ఎదురుపడితే వెనక్కి పరుగు పెడతాడు. మాట్లాడాలంటే మూర్ఛబోతాడు. కామెంట్లు పాస్ చెయ్యటం గురించి అసలు విని వుండడు. వాడు లోకంలో అందమైన అమ్మాయిల్ని కలలో కూడా చూడడు. అలా చూడటం మహా పాపం అనుకొంటాడు. దూరదూరంగా, ఎడం ఎడంగా పారిపోతూ వుంటాడు. 'అలాంటి వాళ్ళు మహా సంకుచిత హృదయాంతరంగులై దుర్మార్గులు అయిపోడానికి అవకాశం వుంద'ని షేక్స్పియరో, కాళిదాసో ఎవరో అన్నారు కూడా.

"వాళ్ళకు జనరల్ నాలెడ్జీ అసలుండదు గనుక, అకస్మాత్తుగా ఏ రైల్వే ప్లాట్‌ఫారం మీదో ఓ చక్కని చుక్క కనిపించిందనుకోండి, అంతవరకూ అమ్మాయిల అందచందాల గురించి కనీ వినీ వుండని వాడి మనస్సు ఒక్కసారిగా చలిస్తుంది. మనస్సులో కలకలం బయలుదేరుతుంది. గుండెల్లోంచి ప్రేమ తుపానులా పొంగి వచ్చేస్తుంది. లవ్ ఎట్ ఫస్ట్ సైట్‌తో అమాంతం మూర్ఛపోతాడు. ఆ తరువాత తల కట్టుకుని గెడ్డం పెంచేసుకొని అనేక విధాలుగా మనోవేదన పడొచ్చు. హీరో వెంటనే కత్తో, కటారో, ధామ్మనే పిస్టలో పట్టుకొని, అమెరికన్ కౌబోయ్‌లాగో లేక తెలుగు జానపద హీరోలాగో డ్రెస్ చేసేసుకొని రాయల్ ఫీల్డ్‌లాంటి గుర్రానెక్కి హీరోయిన్‌ను వెతుక్కుంటూ సోలోలు, ఒక్కొక్కప్పుడు డ్రీమ్ సీక్వెన్సు డ్యూయట్లూ పాడుకుంటూ. కొండలూ గుట్టలూ దాడ్డం, దారిలో అడివి మనుషుల్తోటి, క్రూర మృగాల్తోటి బ్రహ్మాండమైన ఫైటింగ్సు గట్రా అయ్యాక కొసకు హీరోయిన్ను కలిపికోవటం ఏ సత్యజిత్ రాయ్ చిత్రంలోనూ సాధ్యం కాకపోయినా ఏ విరలాచార్య పిక్చర్లోనో సుసాధ్యమవ్వచ్చు. కాని నిజజీవితంలో అది సాధ్యం కాకపోవచ్చు.

"బండి గాడి తప్పుతుందనీ ఏ కంట్రీ సరుకో పుచ్చుకొచ్చానని మీరు భ్రమపడకండి. కావలిస్తే నా నోరు వాసన చూడండి. బర్కిలీ వాసన తప్ప ఇంకోటి వస్తే మీసాలు వెంకటేశ్వర స్వామికి పార్శిలు చేస్తాను. ఇంతకూ చెప్పదలచింది ఏమిటంటే సినిమాల్ని జీవితానికి అప్లయి చేసాను అంతే. ఫైటింగ్సూ గట్రా అంటే ఈ రాటెన్ సొసైటీలోని అవక తవకలన్నమాట. నేను చెప్పేవన్నీ నూటికి నూరుపాళ్ళు నిజం. మీ బేచ్చీ అంతా ఫస్టు ఛాన్సులో ఫస్టు క్లాసు మార్కుల్తో కెమిస్ట్రీ పాసవ్వనంత ఒట్టు. ప్రాక్టికల్స్‌లో ఎవ్వరికీ "ఫాస్ఫేట్" రాకుండా ఉండనంత ఒట్టు. కాబట్టిసౌందర్యారాధన చేసేవాడికి ఇట్లాంటి చిక్కులు రావు. వాడి హృదయం మైక్రో

స్కోపులా వుండదు. టెలిస్కోపు అంత అవుతుంది.

అతి ముఖ్యమైన ఇంకో సిద్ధాంతం వెంకటేశం చెబుతూంటాడు. ప్రేమికులు కేవలం ప్రేమనే తింటూ ప్రేమగాలినే పీలుస్తూ బతకలేరు కాబట్టి ప్రేమ వివాహాలు విజయవంతం కావాలంటే ముందు ఆర్థికంగా స్వతంత్రులు కావాలి. ఇది నమ్మదగ్గ నగ్న సత్యం. ప్రేమ రోడ్లో తల దూర్చి పై చెప్పిన రోకటిపోట్లు పడటం కంటే ఒక పొజిషన్‌లోకి వచ్చేక, నచ్చిన, అమ్మా నాన్నా మెచ్చిన సంబంధం చేసేసుకొని ఏ భయం. భీతీ లేకుండా భార్యామణిని హాయిగా ప్రేమించెయ్యవచ్చు. హాయిగా నిజం డ్యూయట్లు పాడుకోవచ్చు. ఎవరి అభ్యంతరమూ వుండదు .

ఇవన్నీ వెంకటేశం అభిప్రాయాలు. వురేయ్ నువ్వు చెప్పేవన్నీ బేలన్స్‌డ్ ఈక్వేషన్సు కావు. నజ భజ జజర ఈజ్ ఈక్వల్ టు తేటగీతి అని కంగారులో తెలుగు పేపర్లో రాసినంత తప్పు'' అని లక్షన్నర ఉదాహరణలతో, సవా లక్ష కొటేషన్లతో బుజూ చెయ్యగల సమర్థులు లేకపోలేరు. కాని ఇంతవరకూ సదరు సాహసకార్యం చేయ సమకట్టిన వీరుడు ముందుకు రాలేదు, కారణం? అఫ్‌కోర్స్! అనూహ్యం కాదు.

వెంకటేశం ఇంత ప్రేమ విరక్తిని ఎందుకు చాటుతున్నాడు. అంటే, వెంకటేశం గత చరిత్ర పుటల్ని తిరగెయ్యక తప్పదు. అందుక్కావాల్సిన సరంజామా కోసం హిస్టరీ స్టూడెంట్ అశోక్‌వర్ధన్ అనబడే పల్లవ్‌ను కన్సల్ట్ చెయ్యక తప్పదు. "యుసీ! హిస్టరీ స్పీక్స్ అండ్ రిపీట్స్ ఇట్‌సెల్ఫ్ అనేది అక్షరాలా అబద్ధం కాదు." అంటూ ప్రారంభిస్తాడో హిస్టరీ పల్లవ్.

"ఉద్యమ నాయకులంతా పదవులు పోగొట్టుకోవటమో, పరపతి పోగొట్టుకోవటమో లేదా ఇంకోటో, ఏదో ఒక షాక్ తిని మహానాయకులై పోతారు. ఉదాహరణగా అనేక చిల్లర నాయకుల్ని పేర్కోవచ్చు. గాంధీగార్ని ఆ జాబితాలో చేర్చకూడదు. కాని ఉదాహరణ ఇవ్వక పోవటం నా నేరం అవుతుంది. గాంధీగారు ఆఫ్రికాలో తెల్లవాళ్ళ సమక్షంలో టెరిబుల్ షాక్ తిన్నాకనే స్వాతంత్ర్య సమరంలోకి జంప్ చేసాడు. వెంకటేశం అంత పెద్ద షాక్ తినకపోయినా చిన్న తరహా షాక్ తిన్నాడు'' అంటూ చరిత్ర ఏకరవు పెడతాడు పల్లవ్.

"వెంకటేశం కాలేజీలో మామూలు పాఠాలతో బాటు సిగరెట్లూ దెయ్యటం, అల్లరి చేసెయ్యటం అందులో ఒక రకమైన ఆనందం అనుభవించటం, అదీ అయ్యాక ప్రేమపాఠాలు వల్లె వేయడం, ప్రేమలో ప్రాక్టికల్స్ మొదలు పెట్టడం అన్నీ ఒకదాని తరువాత ఒకటి ప్రాక్టీస్ ప్రారంభించాడు

కథల్లోనూ, సినిమాల్లోనూ, కాలేజీలోనూ, హాస్టల్లోనూ, ఇంటా, బయటా ప్రేమ కథలు అనేకం విని విని బోరెత్తని వెంకటేశానికి విశ్వమంతా ప్రేమమయంగా కనిపించింది. తనకూ ప్రేమించెయ్యాలనే బుద్ధిపుట్టింది. ఎవర్ని ప్రేమించాలి? సరళ, గిరిజ, అషిమా, అన్నపూర్ణ, కుసుమ,

ఎలిజబెత్, కోమలి, మణి, లక్ష్మి, యూనీస్, భవానీ, అక్తార్, రేవతి వేణి, అనసూయ, అంబ, మేరీ, పద్మ, రాధ, సత్య, ఫాతిమా, చంద్ర, రూత్, వల్లి, మల్లిక అందమైన కాలేజీ అమ్మాయిలందర్నీ మనో వీధిలో పలుకరించాడు ఇమీడియట్‌గా ఒక ప్లాన్ ఆలోచించాడు. అన్ని పేర్లు చీటీలమీద రాసి ఒక్క చీటీ లాటరీతీసి చూసాడు కోమలిపేరు వచ్చింది.

ప్రేమలేఖల సాహిత్యంకోసం కాలేజీ లైబ్రరీనుండి లోకల్ లైబ్రరీ మీదుగా పక్కవీధినుండి అణా లైబ్రరీదాకా కాళ్ళరిగేలా తిరిగి చివరికి "హౌ టు రైట్ లవ్ లెటర్స్" "చలంగారి ప్రేమ లేఖలు" లాంటివి చేజిక్కించుకొని నమిలి మింగేసి అనేక ఒక అరదస్తా కాగితాలవరకూ ఖరాబుచేసి ఘాటుగా ఓ అందమైన ప్రేమ లేఖ వ్రాసేసి, ఎప్పుడూ రెగ్యులర్‌గా సివిలియన్‌గా ఎన్సీసీకి అటెండయ్యి అక్షరాలా పద్దెనిమిది రూపాయల వాషింగ్ ఎలవెన్సు కొట్టేసిన బాబ్జీ ... క్షమించాలి... తెలుగు క్లాస్ ఒక్కదానికీ ఆబ్సెంట్ కాని సరదు కథలూ గట్రా రాసుకునే బాబ్జీతో తప్పులు దిద్దించుకొని, ఒంటరిగా కోమలి వున్న సమయంచూసి ఆ అమ్మాయికి అందచేసాడు.

ఆ చిన్నది ముందుగా తెల్లబోయి హైహీల్సుతో దౌడ సాపుచెయ్య సాహసించ లేక కంగారుగా ఇంకో అమ్మాయి సలహాతో ఎకా ఎకిని మార్చింగ్ చేసుకుంటూ ప్రిన్సిపాలుగారి ముందు నిలబడి ధామ్మని రిపోర్టుచేసి పారేసింది. ఆ తరువాత చాలా చాలా రిపెంట్ అయ్యిందని విశ్వసనీయ వర్గాల ద్వారా వార్త అందాయి చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకొంటే సుఖం లేదని ఊరుకుంది. కాలేజీ అమ్మాయిలకు, అందులోనూ అందమైన అమ్మాయిలకు వింజామరలు వీచే ఫేన్స్ వుండటం గొప్ప క్వాలిఫికేషన్ అనీ అనేక ఉత్తరాలు 'ఆరాధన'తో వస్తూంటాయనీ, 'షేకిటీజీ' తీసుకోవాలనీ, భద్రంగా దాచికొని మురిసిపోవటమో, చించి పారెయ్యటమో, లేదా ఉడికిస్తూనో, [illegible] ప్రేమ వెలిబుచ్చుతూనో జాబివ్వాలనీ, ఆ ఆరాధనాపూర్వక అనుభవం లేని రెండు జడల [illegible] సీ అమ్మాయికేం తెలుసు పాపం!

అనేక ప్రేమ కథలు వి(ఠి)న్న ప్రిన్సిపాలుగారికి మాత్రం మనస్సులో "షేకిటీజీ" అనుభవం పైకి మాత్రం బాగుండదని "ఇంకోసారిల్లా జరిగిందంటే టీసీ పిండి చేతికిస్తా" అని సీరియస్‌గా చెప్పి వారంరోజులు మాత్రం సస్పెండు చేస్తున్నట్టు చెప్పి బైటకి తరిమేశారు. నోటీసు బోర్డులో తనను గురించిన శ్రీముఖం అంటించకుండా, ఇంటికి రాసిన ఉత్తరం పోస్టు చెయ్యకుండా వుండేలా హెడ్ ఆఫ్ ది ఫ్యాన్స్ వెంకట్రావును కాకా పట్టేసి కాలరు ఎగరేసాడు వెంకటేశం.

అంతటితో వెంకటేశం భగ్న ప్రేమ పక్షి అయిపోయి ప్రేమలు లేని ఇంకో క్రొత్త ప్రపంచంలోకి ఎగిరిపోలేదు. కాని "ఫెయిల్యూర్స్ ఆర్ ది స్టెప్పింగ్ స్టోన్స్ ఫర్ గ్రేట్ సక్సెస్" అనుకొని అనేక సీరియల్ కథలు జరిగించాడు. అలాంటి కథలన్నీ బెడిసికొట్టడంతో పార్టీలుమార్చేసి

(అ) రాజకీయ అవకాశవాదుల్లా కొంగ్రొత్త స్లో'గన్నులు' పేల్చడం మొదలెట్టాడు ." అంటూ గత చరిత్ర అంతా పునశ్చరణ చేసి, "అన్నట్టు శారదా టాకీస్‌లో ఏదో హిస్టారికల్ పిక్చరొచ్చి నట్టుంది నడు గురూ " అంటాడు పల్లవ్ ముగింపుగా.

ఇలాంటి ప్రముఖ చరిత్ర కలిగిన వెంకటేశం ప్రేమలో పడ్డాడంటే ముక్కు మీద వేలేసుకోని వారెవరూ ఉండరు. అందరిలోకెల్లా అతిగా సంబరపడిపోయిన వాడు సుబ్బారాయుడు. వెంకటేశం అంటే సుబ్రాయుడికి పిడికెడు జెలసీ అనీ, బ్రహ్మచారి నిలయానికి పోటీలేని నాయకుడిలా వెంకటేశం ఎన్నికై పోతున్నందుకు లోలోపల కుళ్ళిపోతున్నాడనీ, ఈసారి ఆ పదవిని తాను కొట్టెయ్యడానికి 'నెపంధన్'లా ఎదురు చూస్తున్నాడనీ, కాని వెంకటేశం "మిసూమెనాస్ నెపంధి కోలాస్" అంత తెలివైన ఘటం అనీ సుబ్బారాయుడికి చివరికి "హై బిస్ కస్" చట్నీయేననీ బోల్డు బోటానికల్ జోక్సు సుబ్బారాయుడి మీద పేల్చేసారు ఫ్రెండ్సంతా. హాస్టల్ బ్లాకులన్నీ ఎలక్షన్ ఆఫీసు రూముల్లా తయారయ్యాయి. వెంకటేశం ప్రేమలో పడడానికి సుబ్బారాయుడి కుట్ర తప్పకుండా వుండి వుంటుందనే విలనిక్ విట్సు కూడా పుట్టుకొచ్చాయి. నవ్వులు పువ్వులు రాలాయి. అవన్నీ ఏరేసుకొని "జగతి"లో ప్రయిజుకొట్టే సాడు పీయూసీ కుర్ర జోకిష్టు గోపాలం. రికొన్ని 'జ్యోతి'లో అచ్చు కొట్టించే నాడు

ఈ సారి పదవి తప్పకుండా నీదేనని సుబ్బారాయుడికి బాగా బైరుకొట్టి మిత్రులంతా పార్టీ పుచ్చేసుకున్నారు. సుబ్బారాయుడు ఐస్‌వాటరై పోయాడు. వెంకటేశం ప్రేమ సాహసాన్ని వేనోళ్ళ పొగిడాడు. "ప్రేమ వర్ధిల్లాలి" అని అరిచాడు. అరిపించాడు. "వెంకటేశం భగ్న ప్రేమికుడు కాకుండా 'రతీ మన్మధులకు', ప్రేమదేవత 'కుపిడ్'కూ ఆ తరువాత చర్చిల్లోనూ, మసీదుల్లోనూ, దేవాలయాల్లోనూ ప్రార్థనలు జరిపించాలి. అందుకు చందాలు వసూలు చేద్దాం" అన్నాడు.

"నోర్మూయ్! దేశోద్ధారకుడిలా మాట్లాడకు, చందాలు వసూలుచేసి సిగరెట్లూదేద్దామనా? పేకాడేద్దామనా? హాయ్‌దొంగా ..." అన్న బాబ్జీవంక సీరియస్‌గా చూసి, కళ్ళెర్ర చేస్తున్న పోజుపెట్టి "ఇవల్యూషన్ థీరీ ప్రకారమో, సోషల్ కాంట్రాక్టు థీరీ ప్రకారమో, లేదా ఇంకోటో ఇంకోటో ప్రకారమో దేవుళ్ళూ దేవతలూ,దెయ్యాలూ కల్పితాలు కావచ్చు. కాని, చండీ యాగాలూ, రుద్రాభిషేకాలూ, సహస్ర ఘటాభిషేకాలూ, కప్పలపెళ్ళిళ్ళూ మున్నగునవి ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా జరిపించి వానలు కురిపించ వచ్చుననుకున్నప్పుడూ, గరీబీ హఠావో కూడా బాబాల మంత్ర దండంలాంటి దాంతో సాధించవచ్చునను కున్నప్పుడూ మన నాయకులకు లేని తప్పు నాకు వచ్చిందా?'! అని సుబ్బారాయుడు గట్టిగా దబాయించి పారేశాడు.

ఇదంతా జరిగిన రెండు మూడురోజుల తరువాత గాబోలు వెంకటేశం హాస్టలుకు వచ్చిపడ్డాడు. ఎక్కడెక్కడ తిరిగాడో ఏమిటో పాపం? ప్రేమజ్వరం వచ్చి చాలా 'ఇదై' పోయి వుంటాడనీ, పుట్టెడు

సానుభూతి ఒలకబోద్దామని రెడీగా వున్న మిత్రకూటమినందర్నీ ఫూల్స్‌ని చేసి పారే శాడు.

"నేను ప్రేమలో పడటం నిజం. ఇది ఇదివరకటి ఆకతాయి ప్రేమకాదు. ఆ ముద్దబంతి నన్ను చూసి అందంగా అతి ప్రేమగా నవ్వింది. నా హృదయమంతా ప్రేమతో ఉప్పొంగిపోయింది. హృద యంలో సిరలూ. ధమనులతో బాటు 'ప్రేమలు' కూడా వుంటాయనే నగ్నసత్యం ఇప్పుడిప్పుడే తెలుస్తుంది. నా హృదయం 'లబ్ డబ్' అనటం మానేసి 'ప్రేమ ప్రేమ' అనటం మొదలెట్టింది. చక్రా ల్లాంటి ఆమెకళ్ళు, నవ్వితే సొట్టలు బడే గులాబి చెక్కిళ్ళు, ఆమె చలాకీతనం, నన్ను ప్రేమ ఉచ్చులో బిగించాయి ఆమె తోడిదే నా జీవితము. అలా కాకుంటే నేను కథలు రాయటం మానేసినంత ఒట్టు డిగ్రీ చదువు వదిలేసి సన్యాసు ల్లోనో,హిప్పీల్లోనోకలిసిపోయినంత ఒట్టు.

కాలేజీ ఎలక్షన్లో పోటీ చెయ్యనంతటి ఒట్టు ఇంకా చెప్పాలంటే ఎకనమిక్స్ ప్రొఫెసరు మగ స్టూడెంట్సును సైతం ప్రశ్న లడగటం మానేసినంత ఒట్టు అన్నట్టు చెప్పటం మరిచాను, ఏ సలహాల చెవులాయ్ సలహా నా కక్కర్లేదు. మీరు నా గురించి కథలల్లి ప్రచారం చేసుకోండి. 'పార్టీ' అంటారా తర్వాత చూద్దాం" అంటూ బడబడా వాగేసి మళ్ళీ చటుక్కున మాయ మయ్యాడు బేతాళుడిలా. "నిజంగా వీడికి ప్రేమ పైత్యం ముదిరిపోయింది. విజయ విహార్‌లోనో అలంకార్ కేఫ్‌లోనో ఐదు రకాల పెసరెట్లు అందరం ఆరగించేసి బిల్లు విడిచేత ఇప్పిస్తేనే గాని వీడి తిక్క కుదరదు" అన్నాడు పెసరెట్ల ఫాన్ విక్టర్.

* * *

"ఎంతవరకూ వచ్చిందిరా నీ ప్రేమ కథ? పోటీకి నిలుస్తుందా? మామూలు ప్రచురణకయినా వుంటుందా? బుట్టదాఖలా అవుతుందా? లేక తిరిగొస్తుందా?" అన్నాడు దాసు వెంకటేశంతో బస్సుస్టాప్‌లో కనబడి.

మిల్టన్నో, సింగళి సూరననో నమ లటం మొదలెట్టాడు వెంకటేశం. రెండు క్షణాలయ్యాక నమలటం ఆపి "ఇంకా రాయటం మొదలెట్టలేదురా?" అన్నాడు నీరసంగా.

"ఇంత లేటా? నీకన్నా తిరుపతి పాసెంజరు నయం." అన్నాడు దాసు.

"ఏం చెయ్యనురా " అన్నాడు వెంకటేశం.

"ఏం చెయ్యనంటావేరా ఉత్తరకుమా రా? సరళతో నీకు బొత్తిగా పరిచయం లేకపోలేదు. ఆవిడ నీలోని రచయితగాణ్ణి కొద్దో గొప్పో ఆరాధిస్తుంది. పైపెచ్చు అపుడే ఓ రచయిత్రి తన కథలు దిద్ది పెట్టమని నిన్ను అడుగుతూంటుంది. ఆ మాత్రం పరిచయం చాలు నువ్వు గట్టె క్కడానికి."

"'మీ థాట్ చాలా గొప్పది. ఇలాంటి కథలే చివరకు సాహితీ ప్రపంచంలో నిలి చేవి' అని మెత్తగా కోసేయ్. శుక్రాచా ర్యుడి నీతి ప్రకారం అబద్ధం ఆట్టం తప్పు లేదు, అంతే కాని నువ్వు మూడ కన్నులు కాదు, వెయ్యికన్నులు చేసుకొని చూసినా భయపడేది లేదు. నువ్వు జగదీ

శ్వరుడివి అయితే అయ్యేండొచ్చు. కాని నిజం మాత్రం దాగదు. నీ భార్య కురులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వెట్ చిమ్మవనటం, సహజ పరిమళం కలిగివుంటాయనటం అక్షరాలా తప్పు ' అని నక్కీరుడిలా ఫ్రాంక్‌గా మాట్లాడేవా నీ పని ఖాళీ. నిన్ను ఆమె ఏ 'ఎండ్ మీ బా జింజి వాలీస్'గానో లేదా 'ఆస్కారికి లుంబ్రు కోయిద్దో' అయిపొమ్మని శపించెయ్యగలదు.

కథ చాలా చప్పుగా వుందని ఎప్పుడూ అనకు. కావలిస్తే ఇలా మార్చి రాయండి అను. అంతకూ అవసర మనుకొంటే ఒకటో అరో నీ సొంత థీమ్స్ ఆమెకు సొంతంగా యిచ్చెయ్. కావలిస్తే నేను నీకు థీమ్స్ చెబుతాను. గొప్ప ఫ్యూచర్ వుందని గాస్ కొట్టు. ఓడ్ హౌస్‌నుండి ముళ్ళపూడివరకూ, రస్సెల్‌నుండి బుచ్చిబాబువరకూ, చాసో, రావిశాస్త్రినుండి గోపీచంద్‌వరకూ. షేక్స్పియర్స్, షాల నుండి ఇబ్సన్‌వరకూ, గొల్లపూడి మారుతీ రావునుండి,ఆదివిష్ణువరకు మారేమండ సీతా రామయ్యనుండి బాబ్జీ అనబడే బాబూరావు వరకూ, డేర్ కార్నెల్ నుండి ముని మాణిక్యం గారివరకూ జాషువాగారి నుండి విశ్వనాధవారి వరకూ, అక్కడ నుండి అగథా క్రిస్టీవరకూ, అగథా క్రిస్టీనుండి కొమ్మూరి సాంబశివరావువరకూ డిస్కస్ చేసి పారేయ్. ఎన్ని పేర్లు ఎక్కువ దొర్లితే శ మంచిది. నీ సాహిత్య పరిమకు ంగై పోవాలి. ఆమెకు బోరుకొడు పసిగడితే వెంటనే టాపిక్ ఫ్ రిచర్డ్‌ను ఎత్తుకొని తిన్నగా సైరాబాను దగ్గరికి వచ్చేయ్. అక్కడ నుండి బయలుదేరి మద్రాసులో దిగు.... వింటున్నావా?

ఆ తరువాత ఓ అందమైన సాయంత్రం హాలీవుడ్ హీరోలా, హాలీవుడ్ హీరో ఏం ఖర్మ? పదహారణాల లేదా నూరుపైసల తెలుగు హీరోలా "ఐ లవ్‌యూ" అని చెప్పెయ్. అనుకూలంగా రిప్లయి రాక పోతే, నేను నీ జతపచ్చి కొట్టేసినంతఒట్టు, కథల పోటీలో నీకు ప్రయిజ్ వచ్చినా మేమంతా నీకు సన్మానం చెయ్యకుండా వూరుకున్నంత ఒట్టు బేటిల్ బోయ్ ఎటు జెడ్ పిండేసి నువ్వు ఫేలయిపోయినంత ఒట్టు ఇంకా ఎన్ని ఒట్లు వెయ్యమంటావ్? " అన్నాడు దాసు.

"వురేయ్! ఆపరా నా చిట్టి తండ్రీ. ఎంత తేలిగ్గా చెప్పేసావురా విపరీతమైన భయమేస్తుందిరా?"

"అయితే ఇంకో పనిచెయ్యి. అందంగా పొందికగా ప్రేమ పత్రం తయారుచేసి ఆమె చేతికియ్యిలేదా డబ్బాలో వేసెయ్యి" తేల్చిపారేసాడు దాసు.

పాత కథలన్నీ మదిలో తిరగటం మొదలెట్టడంతో ఆలోచనలో పడ్డాడు వెంకటేశం.

"ఓరి పిరికి ప్రేమపక్షీ! నీకన్నా నీ కథల్లోని పాత్రలు నయం. ఆమాత్రం సాహసం చెయ్యలేనివాడి వింకెందుకు పని కొస్తావురా? నీ ప్రేమ కథలు సంకలనంగా వెయ్యించటం కాదురా, తగలెయ్యాలిరా! ఏ ఋషీకేశ్‌కో, పాండురంగడి కొండ మీదకో లేకపోతే సారంగధర మెట్టమీదకో పోయి ప్రేమ మంత్రం జపిస్తూ తపస్సు

చేసుకో. ప్రజలు నై వేద్యం పెడతారు. ఏ ప్రేమ త్రిమూర్తులో సరళను ఎత్తుకొచ్చి నీతో ముడేస్తారు'' అన్నాడు కోపంగా దాసు.

షేక్స్పియర్ మొహం పెట్టిన వెంక టేశాన్ని చూసి జాలిపడి ''అంత బేజారై పోవద్దు భాయ్! నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌లా నీది చిన్నడుగయినా పెద్దడుగు అనుకో . అన్నట్టు యూనివర్సిటీవాళ్ళ సప్తాహం వస్తున్నట్టుంది విష్ యూ బెస్టాఫ్ లక్'' అన్నాడు దాసు.

కాఫీ టిఫిన్లతో దాసుకు పూజచేద్దామను కొన్న వెంకటేశం ఆలోచనని కరెక్టు టయానికి వచ్చిన సిటీ బస్సు ఆపుచేసింది. దాసు బస్సెక్కేసాడు.

*　　　*　　　*

ఆ తరువాత వెంకటేశం, సరళా బీచ్‌లో చాలాసార్లు కలుసుకొన్నారు. కాలేజీ కబుర్లూ, కథలూ కాకరకాయలూ చాలా మాట్లాడుకున్నారు. అయితే ''ఐలవ్‌యూ'' అనే సాహసం వెంకటేశం చెయ్యలేక పోయాడు. ఇది ఇండియా అని తనకు తాను సరి పెట్టుకొని ఉత్తరాయణంలో పడాలని అనుకొని గట్టిగా నిర్ణయించేసు కొని ఆ కార్యక్రమంలో నిమగ్నం అయి పోయాడు. అయితే అతగాడి ఆశ సెంచరీ కొట్టేముందు ఔటైన వాడేకర్‌లా, పటా డిలా అడియాశ అయిపోయింది. సరళ ఎవరిదో పెళ్ళికి ఏదో వూరు చెక్కేసింది.

సరళతో తనకు ఎప్పటినుండో పరి చయమున్నా తనను చూసి నవ్విన ఆరోజు నుండే ఆమె ప్రేమకు తహతహ లాడు తున్నాడు. సరళ ఎన్నిసార్లు నవ్వలేదు? కాని ఈ నవ్వువేరు ''సరళ తన ప్రేమను అపార్థం చేసుకుంటుందేమో?'' ఏమూలో దాక్కున్న డౌట్ రక్కున అవు టయింది. విలన్‌లా ముందుకు దూసుకొని వచ్చింది. వెంకటేశం గుండె కాయ కలుక్కుమంది. నోటిలో పెట్టుకోబోతున్న ఆఖరి సిగరెట్టును నెలాకరు టయిమ్‌లో ఎవడో లాగేసుకుంటున్నట్టూ, చేతి కంద బోయే అదృష్టం లాటరీ టిక్కెట్టు అను మానం గాలిలో ఎగిరిపోతున్నట్టూ, చేతి కందిన ఇంకో రకం అదృష్టం ఆటమ్ బాంబులా పేలిపోతున్నట్టూ ఫీలయ్యాడు.

అలా జరగటానికి వీల్లేదు. సినిమా ల్లోలా, తన కథల్లోలా ఎంతమంది విలన్సు వచ్చినా, ఆమె హృదయమే ఒక విలన్‌గా మారినా ఆమె ప్రేమను తాను పొందటానికి ఎన్ని సాహసాలైనా చెయ్యటానికి సిద్ధం కమ్మని హృదయం ఘోషపెడుతూంది. ఆమె ఫేవర్ సంపాయించటానికి తను కావలిస్తే స్క్రీన్ హీరో అయిపోతాడు. దేవానందో, దిలీప్‌కుమారో. రాజకపూరో రామారావో, నాగేశ్వర్రావో, కాంతారావో అయిపోతాడు

తను రాసిన ఒక కథలో హీరోయిన్ బాడీ గార్డులా హీరో తిరుగుతూంటాడు. ఆమె అసహ్యించుకుంటూ వుంటుంది. ఒకసారి ఆమె తిరునాళ్ళకో, పుష్కరాలకో వెడుతుంది. గోపాదాల రేవులోనో, కోటి లింగాల దగ్గిరో, అంతర్వేదిలోనో, పాత పట్టి సీమలోనో, కనకదుర్గ గుడి దగ ఎక్కడో స్నానం చేస్తూ చేస్తూ దామని సరదా పుట్టి నీటిలోదిగి మునిగిపోతుంది. ఆమెని

హీరో ప్రాణాలకు లెక్క చెయ్యకుండా అమాంతం నీటిలోకి దూకేసి ఈది ఆవిణ్ణి రక్షించేస్తాడు. ఆమె అసహ్యాన్ని ప్రేమగా మార్చేసుకుంటుంది. లాంగ్ షాట్ లో డ్యూయట్లు పాడేసుకుంటారు.

అలా తనూ ఏదో సాహసం చెయ్యాలి.

ఆలోచిస్తూ నడుస్తున్న వెంకటేశానికి దూరంగా సరళ కనిపించింది. హేండ్ బేగ్ వయ్యారంగా వూపుకుంటూ చకచకా నడిచి ఒంటరిగా వెళుతుంది ఎక్కడికో. వూరి నుండి వచ్చేసింది కాబోలు. "వురేయ్ వెంకటేశం నువ్వు అదృష్టవంతుడివిరా?" తనని తాను అభినందించుకొని అడుగులో అడుగు వేసుకుంటూ వేగాన్ని హెచ్చించాడు. అదే సమయంలో ప్రక్కనున్న చింతతోపులోనుండి ఎవరో ఆగంతకుడు వూడిపడ్డాడు. "ఎవడీ విలన్?" కసిగా ఇంగ్లీషులో తిట్టుకొని గొప్ప జెలసీ ఫీలయ్యాడు. వాడు సరళను సమీపించాడు. అతని చేతిలో తళతళ మెరుస్తున్న డేగర్ వుంది "ఆగు" అన్నాడు సరళ నుద్దేశించి. ఆమె బిత్తరపోయింది. "వాచీ. దుద్దులూ, హేండ్ బేగ్ అన్నీ యిలా యిచ్చేయ్." అన్నాడు బొంగురు గొంతుతో. సరళ బెదురుతూ బెమరుతూ వాచీ తియ్యటంలో నిమగ్నమయింది.

వెంకటేశంలో ఉత్సాహం ఉరకలేసింది. ఆ క్షణంలో జేమ్స్ బాండ్ అయిపోయాడు ఫాంటమ్ అయిపోయాడు యుగంధర్ అయిపోయాడు వెనగ్గా వెళ్ళి రెండు చేతులూ గట్టిగా బిగించి ఆ విలన్ గాడి కుడిభుజం మీద కేజీన్నర గుద్దిచ్చాడు ఆ రౌడీ చేతిలో కత్తి ఎగిరి పడింది వెనక్కి తిరిగేలోగా డొక్కలో ఇంకోటిచ్చాడు. వాడు సర్దుకోకుండా ఐదారు డిష్కీమ్ లు ఇచ్చేసాడు. వాడికి మిల్కా సింగ్ జ్ఞాపకానికి వచ్చి వుంటాడు. పరుగు లంకించుకున్నాడు.

"మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలీకుండా వుంది" అంది సరళ.

"నో మెన్షన్" అనాలనుకొని "మెన్షన్ నాట్" అంటే బాగుంటుందను కొని లేకపోతే "నా చేటాల్" అందామా? "డోంట్ బాదర్" అందామా? అని ఏదీ తేల్చుకోలేక చివరకు ఏమీ అనకుండా చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు. చిరునవ్వుకు ప్రతిగా ఆమె చెయ్యి అందించింది ఆమె చెయ్యి అందుకొని వింత లోకాల్లో తేలిపోతూ ఆమెతో ఏదో చెబుతూ ముందుకు అడుగేసాడు వెంకటేశం.

"ఏమిట్రా పట్టపగలు కలవరింతలు. క్లాసు సంపాయించాలని ఎంత పట్టుదలగా వుంటే మాత్రం నైటంతా కంటిన్యూ చేసి పగలంతా నిద్దరోతూ ఈస్ట్ మన్ కలలు కనటం ఏమీ బావోలేదు. లేచి కాస్త ముఖం కడుక్కొని ఫ్లాస్కులో అమృతం సేవించు, రిలీఫ్ గా ఒక అరగంట చతుర్ముఖ పారాయణం చేద్దాం. అహ్...ఉహ్ .ఉహం హూ హూ హే హే హే.. హే ర రా ..ర ర ర .ర ర . ర రూ ఓ హో హో ర . రా ర ర ర ర .రూ... హమ్ తో హీ రాహేదిల్ కా చెలేహై .అంటూ కిషోర్ కుమార్ ను అందుకొన్న యూసఫ్ గొంతు విని, తను కంటున్న అందమైన ఈస్ట్ మన్ కలర్ ఫ్రేములోంచి హాస్టల్లో

మంచం మీద పడ్డాడు వెంకటేశం.

* * *

''దారి తప్పినట్టున్నారే'' అంది సరళ నవ్వుతూ. ఆమె చేతిలో 'మార్క్‌ట్వెయిన్ హకల్ బెరేఫిన్' వున్నాడు. నవ్వుతూండగా సొట్టలు పడిన ఆమె గులాబీ చెక్కిళ్ళను చూస్తూ.

''అచ్చు మీరు ముద్దబంతిలా, పాల పిట్టలా నవ్వుతారండీ'' అన్నాడు వెంక టేశం ఆమె కెదురుగా ఇసుకలో కూర్చుంటూ. కాళిదాసును డీప్‌గా చదవ నందుకూ, ఇంకా ఎక్కువ పిమిలీలు ఉప యోగించలేక పోయినందుకూ లోలోన తనను తాను తిట్టుకున్నాడు.

''ముద్దబంతి, పాలపిట్ట నవ్వటం చూశారా మీరు'' అంది సరళ.

''ఆ! మిమ్మల్ని చూస్తున్నాగా.''

ఒక్కసారి సీరియస్‌గా చూపి ఫక్కున నవ్వింది సరళ. వెంకటేశం హృదయంలో నియాన్ లైట్లు వెలిగాయి.

''మీ కథల్లోని ఆదర్శహీరోలమీద మా అమ్మాయిలంతా బెట్ కాసుకున్నారు'' అంది సరళ ఏదో మాట్లాడాలని.

''ఏమని?''

''మీ హీరోల చేతలన్నీ నీటిమీద రాత లనీ మీవన్నీ వట్టి కోతలనీ ''

''అయితే ఆ రాతలన్నీ ఎప్పుడో ఒక ప్పుడు అంటే అవకాశం వచ్చినప్పుడు నిజం చేస్తానని మీరు బెట్ కాయండి. తప్పకుండా నెగ్గుతారు.''

''నిజమా?''

''మిమ్మల్ని ప్రేమిస్తున్నంత ఒట్టు'' సాహసించేసాడు హీరో.

''ఏమిటీ?'' ఒక్కసారి ఆశ్చర్యపడింది సరళ.

''నిజం! మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీరు. ''

''మరి ఈ విషయం ఇంతవరకూ ఎందుకు చెప్పలేదు?''

''అవకాశం రాలేదు. ఇప్పుడు చెబు తున్నాను కదూ!''

''వెల్ మై డియర్ ఫ్రెండ్! మిస్టర్ వెంకటేశం!! ఎక్స్‌ట్రీమ్లీ సారీ ''

''ఏమిటి మీరంటున్నది?''

''నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. నిజా నికి నాకీ వర్ణవ్యవస్థ మీదా, రిలిజయన్స్ మీదా అట్టే నమ్మకం లేదు. కాని ఫర్ యువర్ ఇనఫర్మేషన్.''

''అబ్బ అవేం మాటలండీ! నేను రాజా రామ్‌మోహన్‌రాయ్ ఏకలవ్య శిష్యుణ్ణి. .. రాయిస్టును ''

''అది సరే నేను విడోనండీ బాబూ.''

''అబ్బబ్బ! మళ్ళీ మొదటి కొచ్చేరా? వీరేశలింగంగారు నాకు దేవుడి కంటే ఎక్కువ.''

''నన్ను మాట్లాడనివ్వటం లేదు వెంక టేశంగారూ?''

''మాట్లాడండి.''

''మీరు అపార్థం చేసుకోకండి. డైరె క్టుగా చెప్పేస్తున్నాను. ఫైనల్ ఎంపీసీలో నల్లగా పొడుగ్గా 'ఎర్రయ్య' అని వుంటాడు చూసారూ, అతనికి నా హృదయాన్నిచ్చేసి చాలా కాలం అయింది.''

"జోక్ చేస్తున్నారా?"

"జోక్ కాదు పచ్చి నిజం!"

"అన్యాయం!"

"శాంతించండి మహాశయా? మీకే కాదు నాకూ హృదయం వుంది నా హృదయాన్ని నాకు నచ్చిన వాళ్ళకు ఇచ్చే అధికారం నాకు లేదూ?"

"అంతే నంటారా?"

"ప్రేమ త్యాగం చేస్తుందంటారు. మీరు నిజంగా నన్ను ప్రేమిస్తూంటే మీరు మీ ప్రేమను నా ఆనందం కోసం త్యాగం చెయ్యలేరూ?"

"త ప్పకుండాను."

* * *

పది రోజుల తరువాత ఎన్సీసీ బెంగుళూర్ కేంప్‌నుండి వూడిపడ్డ నారాయణ "అందరూ బాగున్నారా?" అని ఓ చిన్న గావుకేక పెట్టి ముసుగుతన్ని లేజీగా పడుకొన్న వెంకటేశాన్నీ. అతగాడి పెరిగిన గడ్డాన్నీ. ప్రక్కనే వున్న ఖాళీ సిగరెట్టు పెట్టెలనూ చూసి గతుక్కుమని. పగలబడి నవ్వుదామనుకొని అంతలోనే సీరియస్ అయిపోయి కథంతా మిత్రులద్వారా విని నిట్టూర్చి "హాయ్! ఎంతపని జరిగిపోయింది వీడికి ధైర్యం చెప్పటం మానేసి జోకులు పేలుస్తున్నార్రా బుద్ధాయిలూ! "ఎమ్మెస్సెమ్" బండిని మీరు ఎప్పుడూ అందుకోలేరనీ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీకి వెళ్ళే బస్సు ఎప్పుడూ లేటవ్వాలనీ అమాయకుడు వెంకటేశం శపించేసాడంటే ఆ శాపం మీకు తగులక మానదు. అందరూ వాడికి అపాలజీ చెప్పుకోండిరోయ్! వురేయ్ వెంకటేశం! బుజ్జిబాబూ!! సరళ కాకపోతే సంధ్య. సంధ్య కాకపోతే శకుంతల, ఆమె కాకపోతే పోర్షియా; మన దేశంలో అమ్మాయిలకు కరువు లేదు గాని లేచి గెడ్డం గీసుకోరా చిట్టి తండ్రీ.. క్లియోపాత్రా సినిమా కెడదాం. అన్నట్టు. ఎవడ్రా ఈ ఎట్టాయ్! అని ఒక్కసారి ఆలోచించి. "హా .హా హా హా.. " అంటూ గట్టిగా మాయల ఫకీరు నవ్వొకటి విసిరేడు నారాయణ.

వెంకటేశం ఛటుక్కున లేచి కూర్చుని "ఏమిట్రా పిచ్చిగాని పట్టలేదు కదా?" అన్నాడు.

"లేదు. మనకు తెలీని ఈ ఎర్రాయ్ ఎవడ్రా? ఎంపీసీలోనే కాదు, కాలేజీ మొత్తానికే ఈ పేరుగల కథానాయకుడు లేడు. సరళ విదోనసీ, ప్రేమించేసాననీ గొప్పగా కోసేసి వెంకటేశానికి పరీక్ష పెట్టి వుంటుంది. వెంకటేశం ద్వేషం పెంచుకోలేదు గనుక నెగ్గినట్టే..." తేల్చి పారేసాడు నారాయణ.

"ఈ సగంతి నువ్వెలా పసిగట్టావురా?" అన్నాడు బాబ్జీ.

"కామన్‌సెన్సు. అదే కాకుండా . మా బామ్మ పిన్ని కూతురూ, సరళ నాయనమ్మ చెల్లెలి...,బాబోయ్ నా సైకిల్రోయ్." చెప్పేది మధ్యలో ఆపి అలవాటుగా గావుకేక పెట్టాడు నారాయణ.

"వురేయ్ నారాయణా! వెంకటేశం నీ సైకిలెక్కి సరళ ఇంటికి వెళ్ళాడు పార్టీ పుచ్చుకుందాం గాని. గావుకేకలు పెట్టకు" అన్నాడు బాబ్జీ. ★